# క్రెడిట్ సొసైటీ ఎలక్షన్స్‌లో టిబిజికెఎస్ జయభేరి

- వేముల శైలేష్ కిరణ్ డైరెక్టర్‌గా ఎన్నిక
- 59 ఓట్లకు గాను 49 ఓట్లు సాధించి మొదటి స్థానం
- విజేతను అభినందించిన ఎంపీ వద్దిరాజు, కాపు కృష్ణ, కాపు సీతాలక్ష్మి



కొత్తగూడెం, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్ షాప్ నందు జరిగిన క్రెడిట్ సొసైటీ ఎలక్షన్స్‌లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అభ్యర్థిగా వేముల శైలేష్ కిరణ్ భారీ మెజార్టీతో 59 ఓట్లకు గాను 49 ఓట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచి గులాబీ జెండా ఎగరవేశారు. సింగరేణికి చెందిన కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్ షాప్ ఉద్యోగుల సహకార పొదుపు సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. హోరాహోరీగా జరిగిన ఈ ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) అభ్యర్థిగా వేముల శైలేష్ కిరణ్ పోటీలో నిలిచారు. అందరి అంచనాలకు మించి ఎన్నికల్లో టిబిజికెఎస్ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో సొసైటీ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. వర్క్



షాప్ క్రెడిట్ సొసైటీ డైరెక్టర్‌గా ఎన్నికై గులాబీ జెండాను రెపరెపలాడించిన శైలేష్ కిరణ్‌ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వారికి సొసైటీ ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఎంపీ రవిచంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, విజయ్ కుమార్, కంచర్ల శ్రీనివాస్, ప్రసాద్ సెంట్రల్ కమిటీ మెంబర్స్ వీరి వెంట అభినందనలు తెలియజేసిన వారు ఫిట్ సెక్రటరీ సూరజ్, బ్రాంచ్ సెక్రటరీ శివకుమార్, అమరేందర్, అశోక్, విజయ భాస్కర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి చైర్మన్, డైరెక్టర్లను కలిసిన రజాక్

కొత్తగూడెం, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)

సింగరేణి సంస్థ 136వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా భారీ ఎత్తున అన్ని ఏరియాలలో "సింగరేణి డే" జరుపుకోవడం జరిగింది. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు ఆధ్వర్యంలో సింగరేణి డే సందర్భంగా కొత్తగూడెం ఏరియాలో జి.ఎం ఆఫీస్, రుద్రంపూర్ ప్రగతి వనంలో స్టాల్స్, అలాగే రామవరం కమ్యూనిటీ హాల్‌ను 30 లక్షలతో రెన్యువేషన్ చేయడం జరిగింది. ఈ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిలుగా సింగరేణి సంస్థ సీ. అండ్ ఎండి ఎన్ బలరాం, ఐ.ఆర్.ఎస్, ఐఎన్టీ యూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి,సత్యనారాయణరావు,(ఈ అండ్ ఎం), జి.వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్(పా),(పి.పి) వీరితో పాటు సుభాని, జి.ఎం,(సిఎన్డి), మనోహర్, జి.ఎం, ప్రాజెక్టు ప్లానింగ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, వికాస్ యాదవ్, ఆల్బర్ట్, కోటిరెడ్డి, ఎస్.ఓ.టు. జి.ఎం, సూర్యనారాయణ జి.ఎం, (సివిల్), నరసింహా రావు,పి.ఓ, శ్రీ రమేష్, పి.ఓ, రవీందర్ ఏజెంట్, సూర్యనారాయణ రాజు ఏజీఎం, (ఈ



అండ్ ఎం), రామకృష్ణ, ఏ.జీ. ఎం,(సివిల్), శివ కేశవరావు డీజీఎం(పర్సనల్) యోహాన్ (ఐఈడి), ఏం వెంకటేశ్వరరావు (ఏ.ఎస్.ఓ) బి.శంకర్,(వర్క్ షాప్) టి.అనిల్, ఉపేందర్ బాబు, శ్రీనివాస్ రావు సెక్యూ రిటీ ఆఫీసర్, ఉద్యోగులు, కార్మిక నాయకులు, అధి కారులు పాల్గొన్నారు. అతిధులు మాట్లాడుతూ మనమందరం కలిసి కష్టపడి పనిచేసి సింగరేణి సంస్థను ముందుకు తీసుకెళ్లే విధంగా అధిక లాభాలు సాధించే విధంగా కృషి చేయాలని సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో నడపాలని, రానున్న రోజులలో ఇంకా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టే విధంగా చూడాలని ప్రతి ఒక్కరికి పేరు పేరునా శుభాకాంక్షలు తెలియజేశారు, రజాక్ నేత్రుతంలో ఐఎన్టియుసి నాయకులు, జి.ఎం, ఆఫీస్, వర్క్ షాపు, రుద్రంపూర్ ప్రగతి వనం స్టాల్స్ ల యందు పర్యవేక్షించడం జరిగింది, ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్కే గౌస్, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, ఈ. మోహన్ రెడ్డి, ఎన్ రామారావు, శనిగరపు కుమార్, కే నట్రాజ్,గోపు కుమార్ స్వామి, సిహెచ్ సాగర్, జి బాలాజీ, నాగేశ్వరరావు,సెంట్రల్ మెంబర్ సకినాల సమ్మయ్య, బి.రాజేశ్వరరావు, బ్రాంచి కార్యదర్శులు సైమన్, తీగల క్రాంతి కుమార్, విప్లవ రెడ్డి, శంకర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ కోటేశ్వ రరావు, నాయకులు పొట్టి కిరణ్, నరేందర్, షుకూర్, రషీద్, సురేష్, రహీం, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## సింగరేణి చైర్మన్‌కు కలిసిన బండారి

కొత్తగూడెం, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)

సింగరేణి సంస్థ 136వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఘనంగా జరుగుతున్న వేడుకల్లో భాగంగా సింగరేణి సీ అండ్ ఎండీ బలరాం నాయక్ (ఐఆర్ఎస్) పాల్గొని సింగరేణి జెండా ఆవిష్కరించారు. సింగరేణి ఆవి ర్భావ 136 వేడుకలు సందర్భంగా సింగరేణి సిఎన్ఎం డీ బలరాం నాయక్ (ఐ.ఆర్.ఎస్)ని మర్యాద పూర్వకంగా కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి కలవడం జరిగింది. అనంతరం వివిధ స్టాల్స్ సందర్శించి రానున్న రోజుల్లో కార్మికులకు భవిష్యత్తు ఉంటుందని సింగరేణి కార్మికులకు అత్యధిక ఉత్పత్తి తీసుకురావాలని కార్మికులు సింగరేణి నీ గత కొన్ని సంవత్సరాలుగా లాభాల బాటలో తీసుక రావడంలో కార్మికులే ప్రధాన పాత్ర పోషిస్తున్నారు అని తెలిపారు.



## నాల్గో రోజు సమ్మె విజయవంతం

కొత్తగూడెం, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల ఉమ్మడి ఖమ్మం జిల్లా 280 మంది ఆధ్వర్యంలో ఐటీడీ భద్రాచల ఎదురుగా నిరువాదిక సమ్మెలో 4వ రోజు విజయవంతమైంది. నిరసన సమ్మెలో పాల్గొన్న గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా వివిధ సంఘాలు, రాజకీయ పార్టీ నాయకులు, ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు హరిప్రియ నాయక్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కినేని సురేందర్, టిటిటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, టిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్, దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు, డీఎస్పీ భద్రాచలం డివిజన్ నాయకులు, భాషా పండితుల నాయకులు బాలు నాయక్ తదితరులు మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అజ్మీర శివనాయక్, రూప్లా నాయక్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి రవికుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు సక్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ బంజారా సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గా దేవీలాల్ నాయక్ ఏకగ్రీవ ఎన్నిక

కొత్తగూడెం, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)

హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన వేదికలో జరిగిన సేవలాల్ బంజారా సంఘం స్థాపించి 10 సంవత్సరాలు గడిచిన సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి రెండు వేల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర కమిటీ దేవీలాల్ నాయక్‌ను సేవలాల్ బంజారా సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం వ్యవస్థాపాక అధ్యక్షులు మోతిలాల్ నాయక్ నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవిలాల్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జాతి సమస్యలపై తన పోరాటం ఉంటుందని జాతి శ్రేయస్సు కోసం పాటుపడతనని బంజారా జాతి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

